
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల జిల్లా వార్తలు
5
ఆదివారం 24 నవంబరు 2024



రిటైర్డ్ కార్మికులకు దీపావళి బోనస్..

- రూ. 18.27 కోట్లు పంపిణీకి ఏర్పాట్లు
- 27న ఖాతాల్లో జమ చేయనున్న యాజమాన్యం

మంచిర్యాల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సింగరేణి రిటైర్డ్ కార్మికులకూ దీపావళి బోనస్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఎండీ ఎన్ బలరాం శనివారం వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు 24 మధ్యలో రిటైర్ అయిన కార్మికులకు బోనస్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 27న పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డు స్కీం(పీఎల్ఆర్ఎస్) రూ.18.27 కోట్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. సంస్థలో రిటైర్ అయిన 2754 మంది కార్మికులకు బోనస్ కింద ఒక్కొక్కరికి రూ. 93,750 విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, సిబ్బంది వ్యవహారాల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు.

గ్రూప్ 2 పరీక్ష కోసం అభ్యర్థులకు మాక్ టెస్టులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ యువతకు గ్రూప్ 2 పరీక్షకు రెండు ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న వరకు దరఖాస్తులు చేసుకోవాలని, డిసెంబరు 2, 3, 9, 10 తేదీల్లో మాక్ టెస్టు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 8555917862లో సంప్రదించాలన్నారు.

పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి

తాండూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సేకరించిన వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎంపీఓ అనిల్, మండల విద్యాధికారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసులేవీ..?



- చెన్నూరు రూట్‌లో గంటల తరబడి నిరీక్షణ
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- ఆదాయం ఉన్నా ట్రిప్పులు పెంచని వైనం

మంచిర్యాల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రద్దీ ఉన్న రూట్లలో ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

చెన్నూరు రూట్‌లో ఆదాయం ఉన్నా... బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. పండుగలు, పెళ్లిళ్ల సమయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సమయానికి బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని చెబుతున్నారు.

చెన్నూరు సెంటర్ పాయింట్...

మంచిర్యాల ఆర్టీసీ డిపో నుంచి జైపూర్ మీదుగా వివిధ మండలాలు, గ్రామాలకు వెళ్లేందుకు చెన్నూరు బస్టాండ్ సెంటర్ పాయింట్‌గా ఉంది. చెన్నూరు బస్టాండ్ నుంచి మండలంలోని ఆస్నాద్, సోమనపల్లి, నాగాపూర్ గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉంది. నాగాపూర్ రోడ్డు వర్షాలకు గుంతలమయం కావడంతో ప్రస్తుతం ఆ రూట్‌లో బస్సులు నడపడం లేదు. అయితే వేసవి, శీతాకాలాల్లో రద్దీ అధికంగానే ఉంటుంది. చెన్నూరుకు 12 కిలోమీటర్ల దూరంలో కోటపల్లి మండలం ఉంది. మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లేందుకు మంచిర్యాల డిపో బస్సులపైనే ప్రజలు ఆధారపడతారు.

మండలంలోని మల్లంపేట, సర్వాయిపేట, వెంచపల్లి, పారుపెల్లి, రావులపల్లి, ఎర్రాయిపేట, కొల్లూరు, రాంపూర్, దేవులవాడ, వెల్మపల్లి, లక్ష్మీపూర్, రాపనపల్లి, అర్జునగుట్ట తదితర గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం ప్రజలు చెన్నూరు, మంచిర్యాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల సంఖ్యకు సరిపడా సర్వీసులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

చెన్నూరు మీదుగా అధికంగా ప్రయాణాలు సాగించే ముఖ్యమైన మండలం వేమనపల్లి. చెన్నూరు నుంచి 30 కిలోమీటర్ల దూరంలో వేమనపల్లి మండల కేంద్రం ఉంది. చెన్నూరు నుంచి కోటపల్లి మీదుగా వేమనపల్లికి వెళ్లాల్సి ఉంటుంది.

మిగతా 7వ పేజీలో...



చెన్నూరు పాయింట్ వద్ద కిక్కిరిసిన ప్రయాణికులు

సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

హాజీపూర్/లక్షెట్టిపేట రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇంటింటా సర్వే ప్రక్రియలో కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శనివారం హాజీపూర్, లక్షెట్టిపేటలో సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వే నిర్దిష్ట నమూనాలో పూర్తిస్థాయిలో సేకరించామన్నారు. సేకరించిన సమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంట్రీ చేస్తున్నామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంట శాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిష్టర్‌లు, ఆహార సామగ్రి, నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం అందించాలని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, సిలబస్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆహారం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ప్రశ్నలను అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాస్ రావుదేశ్ పాండే, ఎంపీడీవో ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



హాజీపూర్‌లో సర్వే నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్టిపేట కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

బోరు బావికి తాళం.. మహిళల ధర్నా


మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించిన మహిళలు

చెన్నూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రజక కాలనీలోని బోరు బావికి మున్సిపల్ అధికారులు తాళం వేయడంతో ఆగ్రహించిన మహిళలు, కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలు, దుస్తులతో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రజక కాలనీలోని బోరు కు మున్సిపల్ అధికారులు తాళం వేశారని, దీంతో బట్టలు ఉతకడానికి, మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన ప్పటికీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరుబావికి తాళం వేస్తే నీటి కోసం ఎక్కడకు వెళ్లాలని ప్రశ్నించారు. స్పందించిన మున్సిపల్ అధికారులు బోరు బావికి వేసిన తాళం తీస్తామని పేర్కొనడంతో ధర్నాను విరమించారు. అక్కడ రెండు వర్గాల మధ్య ఏర్పడుతున్న తగాదాల వల్లనే బోరుబావికి వేరే వర్గం వారు తాళం వేశారని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నా ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానికంగా అందుబాటులో ఉంటానని దైవసాక్షిగా ప్రమాణం చేసి గెలిచిన తర్వాత హైదరాబాద్‌కే పరిమితమయ్యాడని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం 9 పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిందని, బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల కాకపోవడానికి ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమన్నారు. మంత్రి పదవి కోసం ఢిల్లీలో మకాం పెట్టి ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల నూతనంగా మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయని, బెల్లంపల్లికి మంజూరు కాకపోవడానికి ఎమ్మెల్యే చేతకానితనమే కారణమన్నారు. చుట్టపుచూపుగా నెలకు రెండు సార్లు వచ్చి వెళ్తుండడంతో అభివృద్ధి కుంటు పడుతుందని పేర్కొన్నారు. ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరితే సరైన సమయంలో ఎల్‌వోసీ అందక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అబద్ధపు హామీలతో రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, బెల్లంపల్లిలో ఎమ్మెల్యే వినోద్ అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. 15 రోజులుగా పట్టణంలో తాగునీటి సమస్య ఉన్నా పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణాధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

పోడు కోసం అటవీ భూమిలో చెట్ల పొదలు నరికివేత


లింగాపూర్ ఫారెస్ట్ బీట్‌లో చెట్ల పొదలు నరికి వేస్తున్న గిరిజనులు

దండేపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట అటవీ రేంజ్ పరిధిలోని లింగాపూర్ బీట్‌లో గిరిజన మహిళలు పోడు కోసం శనివారం చెట్ల పొదలను నరికివేశారు. పది రోజుల వ్యవధిలో రెండు సార్లు భూమిని చదును చేశారు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి అటవీలో చెట్లు నరకవద్దని నచ్చజెప్పినా వినలేదు. దీంతో రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులకు సమాచారం అందించారు. తహసీల్దార్ సంధ్యారాణి, సీఐ అల్లం నరేందర్, ఎస్సైలు ఉదయ్‌కిరణ్, సతీష్‌కుమార్, తాళ్లపేట ఎఫ్ఆర్‌వో సుష్మరావులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోడు భూముల పేరుతో అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేయడం చట్టరీత్యా నేరమన్నారు. రిజర్వు ఫారెస్టు భూముల్లో చెట్ల పొదలు నరికితే అడవికి నష్టం వాటిల్లుతుందన్నారు. అడవులను సంరక్షించే విధంగా అందరూ పాటుపడాలన్నారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో చెట్లు నరికి కేసుల పాలు కావద్దని సూచించారు. భూములు కావలసిన వారు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కౌన్సెలింగ్ ఇచ్చారు.

నేతకానీలకు హక్కులు కల్పించేందుకు కృషి చేస్తా



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, రాంబాబును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య

మంచిర్యాల అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేతకానీలకు జనాభా దామాషా ప్రకారంగా హక్కులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. శనివారం వైశ్యభవన్‌లో ఏర్పాటు చేసిన నేతకాని ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని కులాల సామాజిక, ఆర్థిక, విద్యా పరంగా అభివృద్ధి పర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేతకానిల డిమాండ్లను, కార్పొరేషన్ ఏర్పాటు, సామాజిక భవనం ఏర్పాటు విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, నామి నేటెడ్ పదవులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, హామీలను నెరవేర్చాలని కోరారు. తమ హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లో జరిగే సింహగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, నాయకులు దుర్గం నర్సయ్య, బోర్లకుంట దీపక్‌కుమార్, సెగ్గెం రాజేష్, గోళ్ల రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

నేతకాని మహర్ జిల్లా అధ్యక్షుడిగా రాంబాబు

మందమర్రిటౌన్, (ఆంధ్రజ్యోతి): నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మందమర్రికిచెందిన చునార్కర్ రాంబాబు నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని జరిగిన నేతకాని ఆత్మగౌరవ సభలో రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రాంబాబును సన్మానించారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్, (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు శనివారం పరిశీలించారు. మాతా శిశు ఆసుపత్రి సమీపంలో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేష్, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు. తహసీల్దార్ రఫ్తుల్లా హుస్సేన్ కుమార్తె ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే పరామర్శించారు.

కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల నిరాహార దీక్ష


కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల దీక్ష

నస్పూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల హక్కుల సాధన కోసం శనివారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించాలన్నారు. 2016 చట్టాన్ని అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులను నిర్మించాలన్నారు. బ్యాక్ లాగ్ ఉద్యోగులను భర్తీ, బ్యాంకుల ద్వారా ఉపాధి రుణాలు ఇప్పించాలన్నారు. పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు ఈ నెల 26న చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీక్షకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ళ మల్లేష్ మాదిగ మద్దతు ప్రకటించారు. నాయకులు బీవి అప్పారావు, రాచర్ల రాజయ్య, ముల్కల్ల రాజజేంద్ర ప్రసాద్, ఇందూరి రమేష్, బండోజు నగేష్, మామిడి రాజశేఖర్, ఇప్ప రేష్, ప్రకాష్, సురేష్, షేక్ రావ్ మల్లేష్, గోపాల్, రామ్‌శ్రీనివాస్, లింగమూర్తి, సుశీల అఖిల పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి


నీల్వాయి పాఠశాలలో లైబ్రరీని ప్రారంభిస్తున్న డీఈవో యాదయ్య

వేమనపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. శనివారం నీల్వాయిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మోడల్ లైబ్రరీని ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ జిల్లాలో రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్టు వారి సహకారంతో పాఠశాలల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పలు కథల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులకు ముగ్గురే ఉపాధ్యాయులు ఉన్నారని, ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవోకు విన్నవించారు. ఎంఈవో శ్రీధర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం గిరిధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మధుకర్, రూమ్ టూ రీడ్ ఎల్ఎఫ్ సుచరిత పాల్గొన్నారు.

నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి


మామిడిగూడెంలో రోడ్డుపై పారుతున్న నీటిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కాసిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మామిడిగూడెంలో డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లనే మురుగునీరు రోడ్లపై పారి ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. శనివారం మామిడిగూడెంలో పర్యటించి జ్వర బాధితులకు భరోసా కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో మురుగునీరు రోడ్లపై పారుతుందన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ పగిలి మురుగునీరు పైపుల ద్వారా ప్రజలకు చేరడంతో రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అధికారులు డ్రైనేజీలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలన్నారు. సీపీఎం నాయకులు దూలం శ్రీనివాస్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార వ్యవహారాల లింగధరి గూడెం

- మద్యం, మాంసానికి దూరం
- గ్రామంలో కోళ్లు, మేకలు ఉండవు
- పండుగలు, జాతర సమయంలో బోనం సమర్పణ
- పాఠశాలల, అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్డు నిషేధం

7

మామిడిగూడెంలో కొనసాగుతున్న వైద్య శిబిరం

కాసిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మామిడిగూడెంలో జ్వరాలు విజృంభించడంతో రెండు రోజులుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. శనివారం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. టైర్లు, కుండలు, కూలర్లలో, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అనంతరం మందులను అందజేశారు. డాక్టర్ కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఐయమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా 1) అరుగొజు గిరిబాబు, 2) అరుగొజు రోహిత్ తండ్రి : అరుగొజు సదానందం, వృత్తి వ్యాపారం, నివాసం : అబ్రహంనగర్, రామకృష్ణాపూర్, జిల్లా : మంచిర్యాల. [illegible]

ఇట్లు సం/- నోముల రాజ్‌కుమార్, అడ్వకేట్
రూం నెం. 15, కోర్టు కాంప్లెక్స్, మంచిర్యాల.
సెల్ : 98492 14324

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

JOBS

★ డిసెంబర్ రెండవ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40–50 సం. వయస్సు గల ఆడ మనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు.
ఫోన్ : 81217 42155
AJH-99096

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

క్రైం కార్నర్

కారు బోల్తా : ఇద్దరి మృతి
మృతుల్లో అమ్మమ్మ, మనవరాలు -ఇద్దరికి తీవ్ర గాయాలు





ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు, మృతులు కళ్యాణి , ప్రియ మేఘన (ఫైల్)

బెల్లంపల్లిరూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మరో పది నిమిషాల్లో ఇంటికి చేరుకునే సమయంలో డ్రైవర్ అజాగ్రత్తతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అమ్మమ్మ, మనవరాలు మృతిచెందగా తీవ్ర గాయాలైన దంపతులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీకి చెందిన పారుపెల్లి రాజేష్, భార్య అలేఖ్య, అత్త కళ్యాణి, కూతురు ప్రియమేఘన, కొడుకు సాయి విక్రాంత్‌లు శుక్రవారం కారులో భూపాల పల్లిలో శుభకార్యానికి వెళ్లారు. శనివారం తెల్లవారుజామున తిరిగి వస్తుండగా బెల్లంపల్లి జాతీయ రహదారి సబ్‌స్టేషన్ వద్దకు రాగానే కారు డ్రైవర్ కిరణ్‌కుమార్ నిద్ర మత్తులో అజాగ్రత్తగా నడపడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రియ మేఘన (9) అక్కడికక్కడే మృతిచెందగా కళ్యాణి (54) మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. రాజేష్, అలేఖ్యలకు తీవ్ర గాయాలు కాగా డ్రైవర్ కిరణ్‌కుమార్, రాజేష్ కుమారుడు సాయి విక్రాంత్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. రాజేష్ హైద్రాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబంతో ఉండేవాడు. ఇటీవల అత్తగారింటికి ఇంటికి వచ్చి వర్క్‌ఫ్రం హోం చేస్తుండగా అలేఖ్య మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తుంది. మృతిచెందిన ప్రియమేఘన బెల్లంపల్లి లోని ఓ ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. తాళ్లగురిజాల రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం

దండేపల్లి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): గూడెంలో డీజిల్ ఒంటిపై పోసుకొని శంకర్ అనే వ్యక్తి ఆత్మహత్యయత్నం పాల్పడగా స్థానికులు, పోలీసులు అడ్డుకున్నారు. దారంగుల రాజామౌళి అనే వ్యక్తి గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తికి యేడాది క్రితం పురుగుల మందు తాగించి అతని మృతికి కారణమయ్యాడు. పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బెయిల్‌పై వచ్చిన రాజామౌళి కుటుంబసభ్యులతో కలిసి వేరే ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. శనివారం రాజమౌళి కుటుంబ సభ్యులతో కలిసి గూడెం వచ్చాడు. ఇంటి స్థలాన్ని చదును చేయడానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న మృతుడి తండ్రి శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజమౌళి గ్రామంలో ఉంటే తన కుటుంబసభ్యులకు, తనకు ప్రాణహాని ఉంటుందని తెలిపాడు. లక్సెట్టిపేట ఎస్సై సతీష్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అతని ఇక్కడి నుంచి పంపిచాలని శంకర్ ఒంటిపై డీజిల్ పోసుకొన్నాడు. స్థానికులు కూడా రాజమౌళి గ్రామంలో ఉండకూడదని చెప్పి పోలీసులకు గతంలో ఫిర్యాదు చేశారు. మళ్లీ అతను గూడెం రావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

దండేపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గూడెం గోదావరి వంతెన కింద నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధుడిని వదిలేసి వెళ్ళారు. అచేతన స్థితిలో ఉన్న వృద్ధుడు చలిలో నరకయాత అనుభవించాడు. గమనించిన స్థానికులు వివరాలు అడుగగా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన మారినేని పోచయ్య అని పేర్కొన్నాడు. కొడుకు ఉన్నాడని ఎటు వెళ్లాలో తెలియదని వృద్ధుడు తెలిపాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ఉదయ్‌కిరణ్ వారి బంధువులను పిలిపించి అప్పగించారు.

నేరాల నియంత్రణకు కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న సీఐ రవీందర్

చెన్నూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణ కోసమే కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని పట్టణ సీఐ రవీందర్ పేర్కొన్నారు. శనివారం కిష్టంపేటలో నార్కోటిక్ డాగ్ సహాయంతో గంజాయి విక్రయించే అనుమానితుల ఇండ్లను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 30 బైక్‌లు, ఆటో, నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సీఐ మాట్లాడుతూ యువత గుట్కా, నాటుసారా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరికైనా ఆపద వస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఎస్‌ఐలు సుబ్బారావు, రాజేందర్, పోలీసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దు

శ్రీరాంపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): షాపుల యజమానులు, వాహనదారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని సీఐ వేణుచందర్ అన్నారు. బస్టాండ్, ప్రధాన రహదారుల్లోని షాపుల యజమానులకు శనివారం అవగాహన కల్పించారు. రోడ్డుపై దుకాణాలు పెట్టకూడదని, వాహనాలు రోడ్లపై ఇరువైపులా నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు వాహనాలను ఒక క్రమపద్ధతిలో నిలపాలని సూచించారు. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్‌ఐ సంతోష్, దుకాణాదారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు మాక్ డ్రిల్

బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : శాంతిభద్రతల పరిరక్షణ సమయంలో పోలీసులు వ్యవహరించే తీరుపై శనివారం బెల్లంపల్లి ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్‌ఐ అడ్మిన్ వామనమూర్తి ఆధ్వర్యంలో ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ విధ్వంసాలకు పాల్పడుతున్న సమయంలో నియంత్రించే విధి విధానాలపై వివరించారు. సీఐ ప్రమోద్‌రావు, బెల్లంపల్లి, మంచిర్యాల, జైపూర్ సబ్ డివిజన్‌లోని ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, (ఆంధ్రజ్యోతి): రామగుండం కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఏఆర్ ఏసీపీ సుందర్ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.

లెదర్ పార్కును పునః ప్రారంభించాలి

మందమర్రిరూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మందమర్రిలోని లెదర్ పార్కును పునః ప్రారంభించాలని శనివారం హైద్రాబాద్‌లో లెదర్ పార్కు ఎండీ శ్రీనివాస్ నాయక్‌ను మందమర్రి లెదర్ పార్కు సాధన సమితి సభ్యులు వినతిపత్రం అందించారు. సమితి అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ లెదర్ పార్కు ప్రారంభానికి ప్రభుత్వం కృషి చేయాలని, వంద కోట్ల నిధులను కేటాయించాలని కోరారు. జమ్మికుంట లెదర్ పార్కు అధ్యక్షుడు మోతె స్వామి, రుక్మాపూర్ లెదర్ పార్కు అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

జన్నారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మరోసారి అధికారంలోకి రావడంతో మండల కేంద్రంలో శనివారం రాత్రి బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు, నాయకులు సూర్యం, లక్ష్మీరాజ్యం, గోలి చందు, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో నాణ్యత ప్రమాణాలపై అవగాహన

చెన్నూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆస్నాద, ఓత్కులపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో ఏవో యామిని వరిలో నాణ్యత ప్రమాణాలపై శనివారం అవగాహన కల్పించారు. హార్వెస్టర్‌తో కోత కోసే సమయంలో ఆర్పీఎం 19గా ఉండాలని సూచించారు. అలాగు పత్తిలో నాన్యత ప్రమాణాలు పాటించాన్నారు. వరి కోత కోసిన తర్వాత కొయ్యలను కాల్చవద్దని సూచించారు. సేంద్రీయ వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు.ఏఈవోలు సాగర్, రాజేందర్‌రైతులు పాల్గొన్నారు.

మూడేళ్లుగా అంధకారం

● విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బందులు ● చీకట్లోనే కాలం వెళ్లదీస్తున్న కాలనీవాసులు ● అధికారులు స్పందించాలని వేడుకోలు



విద్యుత్ సౌకర్యానికి నోచుకోని కొత్తకాలనీ

సిర్పూర్(టి), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొత్తకాలనీకి సమీపంలో మూడేళ్ల క్రితం కొంత మంది పేదలు స్థలాలు కొనుక్కుని ఇళ్లు నిర్మించుకున్నారు. కానీ అక్కడికి విద్యుత్ లైన్ లేకపోవడంతో మూడేళ్ల నుంచి అంధకారంలోనే మగ్గుతున్నారు. ఇక్కడ సుమారు 20 గృహాలు ఉన్నాయి.

అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి తమ ఇళ్లకు విద్యుత్‌సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నా విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం డీడీలు కట్టాలని విద్యుత్‌అధికారులు పేర్కొంటున్నారన్నారు. కానీ అధికారులు పేర్కొంటున్నంత మొత్తంలో తాము డీడీలు కట్టలేమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసేదిలేక చీకట్లోనే కీటకాలు, పాములతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతూ కాలం వెల్లదీస్తున్నారు. తమకు విద్యుత్‌సౌకర్యం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ సౌకర్యం పొందలేకపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి తమకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



వైర్లు బిగించకుండా వదిలి వేసిన విద్యుత్ స్తంభం

డీడీ కడితే విద్యుత్ కనెక్షన్ ఇస్తాం: ఇర్ఫాన్, ఏఈ

ప్రభుత్వ నిబంధనల మేరకు కొత్తగా ఇల్లు నిర్మించుకున్న వారు విద్యుత్‌కనెక్షన్ కోసం.. పోల్స్, వైర్‌తో పాటు ఇతర సామగ్రికి దూరభారం మేరకు డీడీ కట్టాల్సి ఉంటుంది. అలా కడితే వారికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

కలెక్టర్‌ను కలిసిన గెజిటెడ్ అధికారులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గెజిటెడ్ ఉద్యోగ సంఘం నాయకులు

ఆసిఫాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఉమర్‌హుస్సేన్, సభ్యులు జాదవ్ జితేందర్, ప్రసాద్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన జిల్లాస్థాయి గ్రంథాలయ వారోత్సవాల్లో సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. పెయింటింగ్‌లో డి మణికంఠ, వ్యాసరచన జూనియర్ విభాగంలో సంజయ్ మొదటి బహుమతి, శివచైతన్య ద్వితీయ, వినయ్ తృతీయ బహుమతులు సాధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవాజీ, ఉదయ కిరణ్, రహీం, శ్రీనివాస్, శంకర్, రాజేంద్రప్రసాద్, మహేష్, రాజన్న, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సర్వే వివరాలను పకడ్బందీగా ఎంట్రీ చేయాలి



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

వాంకిడి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే డాటాఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్‌లైన్ డాటాఎంట్రీని ఎంపీవో ఖాజా అజీముద్దీన్‌తో కలిసి పరిశీ లించారు. డాటాఎంట్రీ సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు రోజువారీగా కలెక్టర్ కార్యాలయానికిపంపించాలని ఆపరేటర్లకు సూచించారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి



ఆసిఫాబాద్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న భక్తులు



కాగజ్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సత్యసాయిబాబా ఆలయంలో సత్య సాయిబాబా 99వ జయంతి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా జెండాను ఆవిష్కరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకుమందు నగరసంకీర్తన, భజన కార్యక్ర మాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పట్టణంలో శనివారం పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచి పూజలు, భజనలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్టు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి చిన్నారులు సంబరాలు జరిపారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

సిర్పూర్(యు)లో 10డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



తిర్యాణిలో చలిమంట కాగుతున్న ప్రజలు

ఆసిఫాబాద్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీమండలాలు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నాయి. శనివారంరాష్ట్రంలోనే సిర్పూర్(యు) మండలంలో 10.0డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదయింది. కెరమెరిలో12.5, వాంకిడిలో12.8, ఆసిఫాబాద్‌లో 13.1డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు తగ్గుముఖంపట్టడంతో ఏజెన్సీ మండలాల్లోని ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలినుంచి ఉపశమనం పొందేందుకు నెగళ్లు, చలిమంటలు కాగుతున్నారు. మంచిర్యాల జిల్లాలో శనివారం 13.1డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

భీమారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ సూచించారు. శనివారం పోలంపల్లి, నుంకరపల్లి,పోతనపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లోని కొనుగోల కేంద్రాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు హార్వెస్టింగ్ సమయంలో ఆర్పీఎం18 ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే తమ శాతం17 ఉండేలా చూడాలన్నారు. తాలు, తప్పలు, రాళ్లు లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు కొనుగోలులో ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 6303928682లో సంప్రదించాలన్నారు.

నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలి

జన్నారం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఏఈవో త్రిసంధ్య పేర్కొన్నారు. శనివారం బాదంపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఆమె మాట్లాడుతూ తేమ17శాతం ఉండేలా చూడాలని పేర్కొన్నారు. కొనుగోలుకేంద్రాల్లో రైతులకు తగినసౌకర్యాలు కల్పించామన్నారు. అనంతరం గ్రామంలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. హార్వెస్టర్ ఫ్యాన్ ఆర్‌పీఎం 19 ఉండేలా చూసుకోవాలని, దీనివల్ల తాలు తప్ప రాదని తెలిపారు. అలాగే పొలాల్లోవరి కొయ్యలను కాల్చవద్దని సూచించారు.

ఘనంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ బర్త్‌డే



రక్తదానం చేసినట్టు సర్టిఫికేట్ అందజేస్తున్న వైద్య సిబ్బంది



సిర్పూర్(టి)లో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాగజ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బర్త్‌డే వేడుకలు శనివారం కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో, పలు వార్డుల్లో కేక్ కట్ చేశారు. ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నివాసంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. యువకులు, కార్యకర్తలతోపాటు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ కూడా రక్తదానం చేశారు. ఈసందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా రక్తదానంతోపాటు ఇతర కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయావార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

బెజ్జూరు/పెంచికలపేట/సిర్పూర్(టి): మండలాల్లో శనివారం ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచారు. పెంచికలపేట మండలంలోని చెడ్వాయి ప్రభుత్వపాఠశాలలో, సిర్పూర్(టి)లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలోనాయకులు ఖాజామోయినుద్దీన్,బాపురావు, రాజలింగు, సారయ్య, తిరుపతి, సిరాజ్, మోహన్, శ్రీనివాస్, మహేష్, శేఖర్, మొండి, దేవాజీ, రవి, చిన్నయ్య, రాజవర్ధన్, షేక్‌చాంద్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు



ఎంఈవోకు సమ్మె నోటీసు అందజేస్తున్న ఉద్యోగులు

లింగాపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సమగ్రశిక్ష ఉద్యో గులు ఎంఈవో శ్రీనివాసరావుకు సమ్మెనోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ సీయం రేవంత్ రెడ్డి గతంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిస్కరిస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. 15రోజుల్లో న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, గోదావరి మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గోదావరి, సుమన్, రంభ, జ్యోతి, వనిత, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత



పోస్టర్‌లు విడుదల చేస్తున్న అటవీఅధికారులు

లింగాపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): వన్యప్రాణుల రక్షణ మన అందరి బాధ్యత అని జోడేఘాట్ రేంజ్ అధికారి నానేశ్వర్, లింగాపూర్ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్‌వర్మ అన్నారు. శనివారం మండలకేంద్రంలో వన్యప్రాణుల రక్షణ పోస్టర్లను విడుదలచేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా వన్యప్రాణుల కోసం విద్యుత్‌తీగలను అమర్చితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌వో అనూష, భగవంత్‌రావు, ఎఫ్‌బీవో హరిత, మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

బెజ్జూరు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను శనివారం బీజేపీ, కాంగ్రెస్‌నాయకులు వేర్వేరుగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయాపార్టీల నాయకులు బాలకృష్ణ, దిగంబర్, వసీఖాన్, రాజారాం, తిరుపతి, దిలీప్, శ్యాంసుందర్, శంకర్, రాజారాం, హకీం, బాబాజీ, సత్తయ్య, హనుమంతు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి సేవలో మహిళా భక్తులు

బెజ్జూరు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లికార్జునుడి సేవకు మహిళా భక్తులు వెళ్లారు. బెజ్జూరు మండలానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు మల్లికార్జున సేవకు తరలివెళ్లి సేవ చేస్తున్నారు. దాదాపు 20మంది మహిళలు శ్రీశైలం ఆలయంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దైవ కార్యములో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అక్కడ సేవ చేస్తున్న మహిళలు పేర్కొన్నారు.



కార్మికులకు నాణ్యమైన పనిముట్లు అందించాలి

కాసిపేట, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కార్మికులకు నాణ్యమైన పనిముట్లులేక ఇబ్బందులు పడుతున్నారని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జీ చిప్పనర్సయ్య అన్నారు. శనివారం కాసిపేట 1వగనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కోల్‌కటింగ్ చేసేందుకు నాణ్యమైనబిట్లు లేక ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. కార్మికులకు బూట్లు, హెల్మెట్‌లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాన్‌హౌజ్ దగ్గర ఫ్యాన్ ఆపరేటర్ కోసం రూమ్ ఏర్పాటుచేయాలని, బైకుల పార్కింగ్ కోసం షెడ్లు నిర్మించాలని డిమాండ్‌చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం గని మేనేజర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌కార్యదర్శి దాగం మల్లేష్, గని పిట్‌సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, బొద్దుల వెంకటేష్, నర్సయ్య, సుభాష్‌చంద్రబోస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పాన్, ఆధార్‌కార్డులు అనుసంధానం చేసుకోండి

శ్రీరాంపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి ఉద్యోగులు తమ పాన్‌కార్డుకు, ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలని డీజీఎం(పర్సనల్) పి అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయపుపన్నుశాఖ ఆదేశాల ప్రకారం అనుసంధానం తప్పనిసరి అన్నారు. ఏరియాలో ఇప్పటివరకు 350మంది ఉద్యోగులు ఆధార్, పాన్ కార్డుల అనుసంధానం చేసుకోలేదన్నారు. దీనివల్ల ఆదాయపు పన్నుశాఖ జరిమానాగా అనుసంధానం చేసుకునేవరకు ఒక్కో ఉద్యోగి వేతనం నుంచి 20శాతం మినహాయించుకుంటుందన్నారు. ఈవిషయాన్ని ఉద్యోగులు గమనించాలని ఆయన కోరారు.

బీసీల హక్కుల సాధనకు పోరాడాలి

శ్రీరాంపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులు తమ హక్కుల సాధనకు పోరాడాలని సింగరేణి కాలరీస్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ముష్కె సమ్మయ్య, బి మారుతి, బద్రి బుచ్చయ్య అన్నారు. శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో బీసీఉద్యోగులతో వారు సమావేశమయ్యారు. బీసీసంఘాన్ని మరింత బలపరిచేందుకు నూతననియమకాలు చేపట్టారు. సంఘంకన్వీనర్‌గా అమరగొండ మహేష్, కో-కన్వీనర్‌గా మెరుగు సంధ్యను నియమించారు. బీసీల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాంచందర్, సాంబయ్య, సందీప్, బాలయ్య, శ్రీధర్, శ్రీనివాస్, నాగలక్ష్మీ, అఖిల, కళ్యాణి, అరుంధతి, సంధ్య, వాసవి, పూజ, భవాని, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసులేవీ..?

5వ పేజీ తరువాయి

మండలంలోని కేతనపల్లి, ముల్కలపేట, నీల్వాయి, వేమనపల్లి, గొర్లపల్లి, సొంపుటం గ్రామాలకు ప్రస్తుతం బస్సు సౌకర్యం ఉంది. ఈ రూట్‌లోనూ సరిపడా బస్సులు లేవని ప్రయాణికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ-మహారాష్ట్రలను కలుపుతూ ప్రాణహిత నదిపై కోటపల్లి మండలం రాపన్‌పల్లి వద్ద అంతర్రాష్ట్ర వంతెన నిర్మాణం జరిగినప్పటి నుంచి ఈ మార్గంలో ప్రయాణించే వారి సంఖ్య పెరిగింది. ప్రాణహిత వంతెన మీదుగా మహారాష్ట్రలోని సిరొంచ, తెలంగాణలోని కాళేశ్వరం, భూపాల్‌పల్లి ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుం టారు. సమయానికి బస్సు సర్వీసులు అందుబాటులో లేనికారణంగా వారంతా ప్రైవేటు వాహనాలపై ఆధారపడతారు.

అధిక ఆదాయం

చెన్నూరు రూట్‌లో ఆర్టీసీకి పుష్కలంగా ఆదాయం సమకూరుతోంది. మంచిర్యాల డిపో నుంచి రోజు చెన్నూరు రూట్‌లో 40 బస్సులు వివిధ మండలాలు, గ్రామాలకు నడుస్తున్నాయి. 40 సర్వీసులు 78 ట్రిప్పులు కొడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మార్గంలో నిత్యం 11వేల పై చిలుకు ప్రయాణికులు కేవలం బస్సుల ద్వారానే రాకపోకలు సాగిస్తుంటారు. 78 సర్వీసుల్లో సగటున 140 మంది ప్రయాణికులు కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు. రెండు, మూడు గంటలపాటు నిలబడాల్సి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మంచిర్యాల డిపోలో అన్ని రూట్లలో కలిపి మొత్తం రోజుకు రూ.35 లక్షల ఆదాయం సమకూరుతోంది. అందులో నగదు రూ.17 లక్షలు కాగా మిగతా మహాలక్ష్మి పథకం కింద వస్తోంది. డిపోకు నిత్యం వస్తున్న ఆదాయంలో అధికంగా చెన్నూర్ రూట్‌లోనే రావడం గమనార్హం. అయినా ఈ మార్గంలో సరిపడా బస్సుల సంఖ్యను అధికారులు పెంచడం లేదు.

బస్సుల సంఖ్య పెంచాలి..: మల్లారెడ్డి, చెన్నూరు



సుమారు రెండు గంటలపాటు చెన్నూరు బస్సు కోసం వేచి చూస్తున్నా. చెన్నూరు వైపు నుంచి మంచిర్యాలకు నిత్యం చాలా మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్టీసీకి ఆదాయం ఉన్నా బస్సులను మాత్రం పెంచడం లేదు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలి.

బస్సులను పెంచుతాం..: జనార్దన్, డిపో మేనేజర్

మంచిర్యాల డిపో నుంచి చెన్నూరు వైపు సరిపడా బస్సు సర్వీసులను నడుపుతున్నాం. కొన్ని రూట్లలో వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతినడంతో తాత్కాలికంగా బస్సులను నిలిపివేశాం. రాకపోకలకు అనుకూలం కాగానే ట్రిప్పుల సంఖ్యను పెంచుతాం. చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి రూట్లలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని బస్సులను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం.

ఆచార వ్యవహారాల లింగధరి గూడెం

- మద్యం, మాంసానికి దూరం
- గ్రామంలో కోళ్లు, మేకలు ఉండవు
- పండుగలు, జాతర సమయంలో బోనం సమర్పణ
- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్డు నిషేధం

పండుగ, జాతర, శుభకార్యాలు అంటే మాంసం, మద్యం ఉండాల్సిందే. కానీ లింగధరి గూడెం గ్రామస్థులు వాటికి దూరంగా ఉంటారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను ఇప్పటికీ పాటిస్తున్నారు... ఉద్యోగ, ఉపాధిరీత్యా యువత ఎక్కడ ఉన్నా యువత కూడా వాటిని ఆచరిస్తున్నారు... శివుడిని పూజించే వీరు మెడలో శివలింగంతో కూడిన రుద్రాక్ష ధరిస్తారు... గ్రామ ఆచార వ్యవహారాలపై **ఆదివారం ప్రత్యేకం...**



బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పూర్వీకుల కట్టుబాట్లను గౌరవిస్తూ మద్యం, మాంసం ముట్టకుండా సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు లింగధరి గూడెం గ్రామస్థులు. గ్రామంలో కోళ్లు, మేకలు సైతం ఉండవు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం కోసం ఇచ్చే కోడిగుడ్డు కూడా నిషేధం. పూర్వీకుల నుంచి మద్యం, మాంసం తినకూడదని పెట్టుకున్న కట్టుబాట్లను ఇప్పటికీ గ్రామస్థులు పాటిస్తున్నారు. ఈ గ్రామంలో శివాలయాలతో పాటు కొండయ్య మహారాజ్ ఆలయం ఉంది.

మద్యం ముట్టరు...మాంసం తినరు....

బెల్లంపల్లి మండలంలోని లింగధరిగూడెం, తాండూర్ మండలంలోని లింగధరిగూడెం ఆచారాలకు, సంప్రదాయాలకు, కట్టుబాట్లకు నిలయంగా ఉంటుంది. కోయ కులానికి చెందిన 200 కుటుంబాలకు పైగా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. వీరంతా మద్యం ముట్టరు, మాంసం తినరు. ఇతర కులాలకు సంబంధించిన వారు ఎవరు గ్రామంలో ఉండరు.

అలాగే ఈ గ్రామ ప్రజలందరికి ఒకే మాట, ఒకే బాటగా పూర్వీకుల నుంచి వచ్చే ప్రాచీన సంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తున్నారు. గ్రామస్థులందరూ వారి కులదైవం శివునికి పూజలు నిర్వహిస్తారు. మద్యం, మాంసానికి దూరంగా ఉండాలని పూర్వీకుల నుంచి వస్తుందని పెద్దలు తమ పిల్లలకు వివరిస్తుంటారు. ఏ శుభకార్యం జరిగినా కూరగాయల భోజనం పెడతారు.

కోళ్లు, మేకలు ఉండవు...

గ్రామంలో ఎక్కడ చూసినా కూడా కోళ్లు, మేకలు కనిపించవు. ప్రతి ఇంట్లో పాడి పశువులు ఉంటాయి. మద్యం, మాంసం దుకాణాలు కనిపించవు. పండగల సమయంలో, జాతర సమయంలో గ్రామ దేవతలకు కోళ్లు, మేకలు బలివ్వకుండా బోనాలు మాత్రమే సమర్పిస్తారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ఉండదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం కోడిగుడ్లు పంపిణీ చేయరు. కోడిగుడ్లు నిషేధమని తీర్మానం చేసి అధికారులకు అందజేశారు. దీంతో కోడిగుడ్లకు బదులు అరటిపండ్లు అందిస్తున్నారు. యువత కూడా ఇవే ఆచారాలను పాటిస్తున్నారు.

గ్రామస్తులందరి మెడలో శివలింగంతో కూడిన రుద్రాక్ష మాల ఉంటుంది. ఉదయం శివ లింగానికి పూజ చేసిన అనంతరమే భోజనం చేస్తారు. లింగధరిగూడెంలోని ఎంతో మంది యువకులు వివిధ ఉద్యోగాల నిమిత్తం ఇతర పట్టణాల్లో కుటుంబీకులతో జీవనం సాగిస్తున్నారు. అయినా వీరు వివాహం చేసుకోవాలంటే తప్పని సరిగా లింగధరిగూడెం గ్రామానికి వచ్చి వివాహం చేసుకుంటారు. వీరి పెళ్లి సంప్రదాయాలు సైతం

సంప్రదాయాలను పాటిస్తున్న వైనం

ప్రత్యేకంగా ఉంటాయి. సాధారణంగా వివాహం అమ్మాయి ఇంటి వద్ద జరగాల్సి ఉంటుంది. కానీ ఈ గ్రామంలో అబ్బాయి ఇంటి వద్ద వివాహం జరిపిస్తారు. గ్రామంలో ఎవరైనా మృతిచెందితే దహన సంస్కారాలకు తీసుకువెళ్లే సమయంలో పాడెపై కూర్చుండబెట్టి శ్మశానికి తీసుకువెళ్లి గొయ్యిలో కూర్చుండబెట్టి శివ లింగాన్ని చేతిలో పెట్టి పూడ్చి వేస్తారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు మృతి చెందితే గ్రామానికి తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహిస్తారు.





లింగధరిగూడెం గ్రామంలోని శివాలయం, కొండయ్య మహారాజ్ ఆలయం

ఆచారాలను పాటిస్తాం

నాగలింగం, లింగధరిగూడెం



పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాన్ని పాటిస్తున్నాం. మాంసం, మద్యాన్ని ముట్టం. భక్తి శ్రద్ధలతో శివుడిని కొలుస్తాం. ఇప్పటి వరకు కట్టుబాట్లను ఉల్లంఘించలేదు. ప్రభుత్వ బడుల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్లను పంపిణీ చేయవద్దని తీర్మానం చేసి అధికారులకు చెప్పాం. ఏదైనా సమస్య వస్తే గ్రామస్థులందరం ఒకే చోట కూర్చుని పరిష్కరించుకుంటాం.

ఆచార వ్యవహారాలను పిల్లలకు తెలియజేస్తున్నాం

జాడి పార్వతి, లింగధరిగూడెం



పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను పిల్లలకు చిన్నప్పటి నుంచే తెలియజేస్తున్నాం. గ్రామంలో కోళ్లను, మేకలను ఎవరు పెంచరు. ఉద్యోగాలు, వ్యాపార నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం లింగధరిగూడెంలోనే వివాహం చేసు కుంటారు. ఏ శుభకార్యం జరిగినా అందరం కలిసి వేడుకలు నిర్వహిస్తాం. పూర్వీకుల నుంచి వస్తున్న కట్టుబాట్లను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

మా గ్రామానికి ప్రత్యేకత ఉంది

చునార్కర్ లక్ష్మీనారాయణ, లింగధరిగూడెం



గ్రామంలో కోళ్లు, మేకలు ఉండవు. మద్యం, మాంసం ఎవరు ముట్టకపోవడం గ్రామ ప్రత్యేకత. పూర్వీకుల కట్టుబాట్లను ఇప్పటి వరకు పాటిస్తుం డడం సంతోషంగా ఉంది. మేము ఎక్కడకు వెళ్లినా గ్రామం పేరు చెబితే మా సంస్కృతి సంప్రదాయాలను బాగుంటాయని గౌరవంతో మాట్లాడుతారు. ప్రతి ఇంటిలో ఆవులు, గేదెలు ఉంటాయి. శివరాత్రి రోజు శివాలయంలో అఖండ దీపాలతో పూజలు, భజనలు చేస్తాం.

న్యూస్ బాక్స్

కొమురం సూరు ఆశయాలను కొనసాగించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమురం సూరు ఆశయాలను కొనసాగించాలని కొలాం సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం భీంరావు అన్నారు. శనివారం పెద్దాపూర్ కొలాంగూడలో నిర్వహించిన కొమురం సూరు 27వ వర్ధంతిని నిర్వహించారు. సంప్రదాయ వాయిద్యాలతో పూజలు చేసి జెండా ఆవిష్కరించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జల్ జంగల్, జమీన్ కోసం పోరాడిన కొమురంభీం అనుచరుడిగా పనిచేసిన కొమురం సూరు ఆశయాలను కొనసాగించేందుకు ఆదివాసీలు కృషి చేయాలన్నారు. నాయకులు ఆత్రం మహేష్, ఆత్రం జంగు, భీంరావు, భగవంతరావు, శ్రీనివాస్, గంగారాం పాల్గొన్నారు.

షాదీఖానా స్థలం కబ్జా కాకుండా చర్యలు

బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శంషీర్‌నగర్‌లో ఉన్న షాదీఖానా స్థలం కబ్జాకాకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. శనివారం రెవెన్యూ సిబ్బంది పోలీసులతో కలిసి స్థలం సర్వే చేపట్టి హద్దులను ఏర్పాటు చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ షాదీఖానా స్థలాన్ని ఎవరైనా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమిని, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు జక్కుల సత్యనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు. బెల్లంపల్లి జేఏసీలో భీమిని నుంచి సత్యనారాయణ గౌడ్, వీగాం నుంచి జోడి తిరుపతిలను ఎన్నికయ్యారు. శనివారం వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్‌లకు ఏడాదికి రూ.12 వేల హామీని ప్రభుత్వం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లపై దాడులు జరిగితే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వన భోజనాలు

గర్మిళ్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడు గజ్జల వెంకన్న మాట్లాడుతూ కార్తీకమాసంలో వనభోజనాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. 200 మంది వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి



చెన్నూరులో సత్యసాయిబాబా పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

చెన్నూరు, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సత్యసాయిబాబా ఆలయంలో శనివారం సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఉదయం ఓంకారం, సుప్రభాతం, మహానగర సంకీర్తన, పల్లకి సేవ తదితర కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): భీమారంలోని సత్యసాయి సదన్‌లో సత్యసాయి బాబా జయంతి వేడుకలను నిర్వహించారు. హోమం, భజన, అన్నదానం చేపట్టారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో నగర సంకీర్తన, గంగాధర ఆలయ ఆవరణలో భజన, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మధ్యాహ్న భోజన కార్మికులకు పోటీలు

మంచిర్యాల అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ప్రతీ మండలం నుంచి ఒక్కో టీమ్ పాల్గొనగా వారికి సామగ్రిని అందజేశారు. పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన విజయ (జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, వేమనపల్లి), రెండో స్థానంలో నిలిచిన సునీత (ఆదర్శ పాఠశాల, మందమర్రి), మూడో స్థానంలో నిలిచిన సత్తమ్మ (జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల, లక్సెట్టిపేట)లకు డీఈవో నగదు బహుమతులను అందజేశారు. సెక్యూరియల్ అఫీసర్ సత్యనారాయణమూర్తి, ఎంఈవో మాలవీదేవి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు పదవులు

మంచిర్యాల అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) మహాసభ జరిగింది. రాష్ట్ర కమిటీలో ఎన్నికలు జరగగా జిల్లా వాసులకు పదవులు దక్కాయి. రాష్ట్ర సహాధ్యక్షుడిగా సిరంగి పవన్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా గాజుల తిరుపతి, చకినారపు సతీష్‌కుమార్, కార్యదర్శిగా ఎస్.అరుణకుమారిలు ఎన్నికయ్యారు. జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తి సత్తయ్య, బన్న రవీందర్‌లు హర్షం వ్యక్తం చేశారు.

టీచర్లకు సర్వే విధులతో విద్యార్థులకు అన్యాయం

నెన్నెల, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలల టీచర్లకు సర్వే విధులు అప్పగించడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని తపస్ జిల్లా మీడియా కన్వీనర్ మోకనపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 6నుంచి చేపట్టిన కులగణనలో టీచర్లు పాల్గొనగా, తాజాగా డిజిటలైజేషన్ కోసం ఉపాధ్యాయులను వాడుకుంటున్నారన్నారు. టీచర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తుండటంతో వచ్చే నెలలో నిర్వహించే ఎన్ఏఎస్ పరీక్ష ఫలితాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. ఇప్పటికైన విద్యేతర కార్యక్రమాల నుంచి టీచర్లకు మినహాంపు ఇవ్వాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

హాజీపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. శనివారం ముల్కల్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. భోజనశాల, హాస్టల్ గదులు, రికార్డులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాజా కూరగాయలతో రుచికరమైన ఆహారం అందజేయాలని, నిర్లక్ష్యం చేయవద్దన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, ఏపీవో మల్లయ్య, ప్రిన్సిపాల్ మోహన్ ఉన్నారు.

జైపూర్, (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించారు. శుభ్రమైన వాతావరణంలో కూరగాయలు భద్ర పరచాలని, నాణ్యమైన పదార్థాలు, కూరగాయలతో ఆహారం వండాలని సూచించారు. వంట గదిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కేజీబీవీ ఎస్‌వో ఫణిబాల, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి ఉన్నారు.

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని దస్నాపూర్ ఆశ్రమ పాఠశాల, నీల్వాయిలోని కస్తూర్బా పాఠశాలను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పరిశీలించారు. వంట గదులు, తరగతి గదులను పరిశీలించారు. బియ్యం, కూరగాయల నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాజా కూరగాయాలతో నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని సూచించారు. కాలం చెల్లిన మందులను పారవేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం వేమనపల్లిలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎంపీవోశ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : హైద్రాబాద్‌లో డిసెంబరు 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల సంఘం జిల్లా కన్వీనర్ తొగరు సుధాకర్ పేర్కొన్నారు. శనివారం కాంటా చౌరస్తాలో సభ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లాలోని మాలలందరు ఏకమై ఇంటికి ఒకరు చొప్పున సింహగర్జన సభకు హాజరు కావాలని కోరారు. కో కన్వీనర్లు గజెల్లి లక్ష్మణ్, కుంబాల రాజేష్, గజెల్లి లక్ష్మణ్, దాసరి వెంకటరమణ, రవికుమార్, మల్లన్న, కనకరాజు పాల్గొన్నారు.

పోలీసులకు ప్రశంసా పత్రం



డీజీపీ జితేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సీఐ అశోక్

నస్పూర్/మంచిర్యాల అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గంజాయి సాగు, నిందితులపై కేసు నమోదు, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో శనివారం మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆకుల అశోక్, డీజీపీ జితేందర్ చేతుల మీదుగా రివార్డులు, ప్రశంసపత్రాలను అందుకున్నారు. రామగుండం సీపీ శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్‌లు అభినందించారు.

రామగుండం ట్రాఫిక్ ఏసీపీ జె.నర్సింహులుకు డీజీపీ జితేందర్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. నర్సింహులు గతంలో పరకాల పోలీస్ స్టేషన్‌లో సీఐగా పనిచేసినప్పుడు అక్రమంగా గంజాయి సాగు చేసిన నిందితుడిపై కేసు నమోదు చేసి శిక్ష పడేందుకు కృషి చేసినందకు డీజీపీ అభినందనలు తెలిపారు.

ఘనంగా చుంచు లక్ష్మయ్య జయంతి

గర్మిళ్ల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాలలోని తెలంగాణ బీసీ జాగృతి కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య జయంతి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. నాయకులు పడాల రామన్న, రమేష్, రాజేశం గౌడ్, సుదర్శన్, రాజు, ప్రభాకర్, రాజు, రవీందర్, రాజు, అంజి, సత్తయ్య, రాంబాబు తదతరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



నంబాలలో చట్టలపై అవగాహన కల్పిస్తున్న సివిల్ జడ్జి

దండేపల్లి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల ప్రజలు నూతన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని లక్సెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్ల షరీఫ్ అన్నారు. శనివారం నంబాలలో న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ సమాజంలో వివిధ సమస్యల పరిష్కారానికి చట్టాలపై అవగాహన అవసరమన్నారు. చట్టాలకు లోబడి నడుచుకుంటే కేసుల పేరుతో ఇబ్బందులు పడాల్సిన పని ఉండదన్నారు. అనంతరం పలువురు న్యాయవాదులు చట్టాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ సంధ్యరాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్, ఏజిపి వేల్పుల సత్యం, ఎస్సై ఉదయ్‌కిరణ్, వ్యవసాయ శాఖ అధికారి అంజిత్‌కుమార్, ఏఈవో అర్చన, పంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ సర్పంచు పుష్పలత పాల్గొన్నారు.

అట్టహాసంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు



బహుమతులు అందిస్తున్న జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్

హాజీపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): గుడిపేటలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపాల్ సిస్టర్ ఆల్ఫీ జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబమూర్తి బహుమతులు అందజేశారు. జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రెటరీ మారయ్య, వైస్ ప్రెసిడెంట్ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బెల్లంపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో 8వ తరగతి చదువుతున్న పొట్ట లక్ష్మీనరసింహా అండర్ 14 ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. శనివారం పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ విజయసాగర్, పీఈటీలు వామన్, రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి



విద్యార్థితో ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు

కాసిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్ 17 నెట్ బాల్ పోటీలకు కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థి వర్షిత్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శనివారం తెలిపారు. ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వ ర్యంలో ఆసిఫాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కన బర్చినట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ , ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

కానరాని బస్ షెల్టర్లు



రద్దీగా ఉన్న బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు
బెజ్జూరులో బస్టాండ్ లేక రోడ్లపై ఉన్న ప్రయాణికులు

- మండుటెండలో ప్రయాణికుల పడిగాపులు
- రోడ్లపైనే బస్సెక్కడం.. దిగడం..
- తాగునీటికి దిక్కులేదు
- తాత్కాలిక ఏర్పాటైనా చేయాలంటున్న ప్రజలు

బెజ్జూరు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు మండలాల్లో బస్సుషెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రకరకాల చార్జీల పేరుతో ప్రయాణికుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్న ఆర్టీసీ సౌకర్యాల కల్పనపై మాత్రం దృష్టిసారించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో పదిహేను మండలాలుండగా కేవలం ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కౌటాల మండలాల్లో మాత్రమే బస్టాండ్‌లు ఉన్నాయి. మిగితా మండలాల్లో కొన్నిచోట్ల కేవలం షెల్టర్లు మాత్రమే ఉన్నాయి. బెజ్జూరు, చింతలమానేపల్లి, సిర్పూర్(టి), దహెగాం, రెబ్బెన, కెరమెరి, తిర్యాణి వంటి మండలాల్లో బస్టాండ్‌లు లేవు. దీనితో వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు. పెంచికలపేటలో చిన్నషెల్టర్ మాత్రమే ఉంది. ప్రయాణికులకు నిలువ నీడలేకపోవడంతో ఎండలోనే నిలవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. బస్సులకోసం గంటల తరబడి రోడ్లపై, కిరాణ దుకాణాల ఎదుట, చెట్ల కింద వేచి చూడాల్సిన దుస్థితి ఉంది.

● హామీలే తప్ప ఆచరణ కరువు..

బెజ్జూరు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారు. ఆచరణలో అమలు చేసిన దాఖలాలు మాత్రం లేవు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేలు బస్టాండ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా విపరీతమైన రద్దీ పెరిగింది. దీంతో నిత్యం వివిధ మండలాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు నిలువ నీడలేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దుకాణాల ఎదుట నిల్చుంటున్నాం..

- బోగ సంతోష్, బెజ్జూరు



బస్టాండ్ లేదు. ఎండకు ప్రాణం పోతోంది. చెట్లకింద, దుకాణాల ఎదుట నిల్చొని కొంచెం ఊపిరి పీల్చుకుంటున్నాం. మాలాంటి వారికోసం, చిన్న పిల్లల కోసమన్నా కనీసం కూర్చోడానికైనా ఏర్పాట్లు చేయాలి. తాగునీరు అందుబాటులో ఉంచాలి.

బస్టాండ్ నిర్మించాలి..

- రాపెల్లి సమ్మన్న, బెజ్జూరు



ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాల్లో బస్టాండ్‌లు ఏర్పాటు చేయాలి. ఎండ వేడిమి కారణంగా బయట ఉండలేకపోతున్నాం. అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మించాలి. వాటిలో తాగునీరు, బాత్‌రూంలు ఏర్పాటు చేయాలి.

● అధికారుల పట్టింపు కరువు..

మండలాల్లో నుంచి ప్రతినిత్యం వివిధ పనుల నిమిత్తం కాగజ్‌నగర్‌కు, జిల్లా కేంద్రానికి ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. పెళ్లిళ్ల తదితర సందర్భాల్లో మహిళలు చంటి పిల్లలతో, కుటుంబసభ్యులు ఎండలోనే వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.గతంలో కొన్నిచోట్ల బస్టాండ్‌ల నిర్మాణం కోసం పాలకులు భూమిపూజ చేసినప్పటికీ ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. రోడ్లపై నిల్చుని ఉన్నా కనీసం తాగడానికి మంచినీరు సైతం దొరకని పరిస్థితి తలెత్తుతోంది.వర్షాకాలంలో తడుచుకుంటూ, ఎండా కాలంలో ఎండకు ఎండుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

● దుస్థితి మారదా..

ప్రయాణికులు అవస్థలు పడకుండా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నా మని చెబుతున్నా ఆర్టీసీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ ద్వారా ప్రభుత్వానికి కోట్ల ఆదాయం సమకూరుతున్నా సౌకర్యాల కల్పనపై శ్రద్ధ చూపడం లేదని పేర్కొంటున్నారు. గతంలో ఆర్టీసీ బస్సు చార్జీలను సైతం పెంచినా వసతులుమాత్రం కల్పించడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సౌకర్యార్థం వసతులు, బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మహిళలకు ఉచితప్రయాణం కల్పించడతో బస్సుల్లో రద్దీకూడా పెరిగింది. ఉచిత ప్రయాణం కావడంతో జిల్లాలోని ఆయామండలాల పరిధిలోని గ్రామాలనుంచి నిత్యం బస్సుల్లో రవాణా కూడా విపరీతంగా పెరిగింది. దీనికి తగ్గట్టుగా సౌకర్యాలు లేనికారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీడీ రమాదేవి

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు ఆర్ రమాదేవి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వసతిగృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని, ప్రధానోపాధ్యాయులు, వసతిగృహ అధికారులు హెడ్‌క్వార్టర్‌లోనే ఉండాలన్నారు. పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలన్నారు. వందరోజుల స్పెషల్ యాక్షన్‌ప్లాన్ అమలు చేయాలన్నారు. జీసీసీనుంచి వచ్చే సరుకులు నాణ్యమైనవి ఉంటేనే తీసుకోవాలని లేకుంటే తీసుకోవద్దన్నారు. సకాలంలో సెలబస్ పూర్తి చేయాలన్నారు. వంటశాల పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సమావేశంలో ఏసీఎంఓ ఉద్ధవ్, క్రీడాధికారిణి మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, ఏటీడీవోలు చిరంజీవి, ఖమర్‌హుస్సేన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి


విద్యార్థినితల్లిదండ్రులను పరామర్శిస్తున్న కేవీపీఎస్ నాయకులు

వాంకిడి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గతనెల 29న ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థిని శైలజకుకార్పొరేట్ వైద్యం అందించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి చొరవ తీసుకోవాలని కేవీపీఎస్ నాయకుడు దినకర్ డిమాండ్ చేశారు. శనివారం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను, ఆమె తల్లిదండ్రులు పరామర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 60మంది విద్యార్థినులు అస్వస్థతకు గురవగా అందులో ఒకరిద్దరు తీవ్రఅవస్థతకు గురయ్యారు. అందరూ కోలుకున్నప్పటికీ విద్యార్థిని శైలజ కోలుకోలేదు. వెంటనే ఆమెకు మెరుగైన విద్యను అందించాలని దినకర్ కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, టీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి తనీష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన సత్రంలో పూజలు


పూజల్లో పాల్గొన్న కోనప్ప దంపతులు

కాగజ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బస్టాండులో సమీపంలో ఉన్న నిత్యాన్నదాన సత్రంలో మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం


యోగా చేస్తున్న సభ్యులు

కౌటాల, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కౌటాల మండల గురుడుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఆయుష్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను డిస్ట్రిక్ ప్రోగ్రాం మేనేజర్ సందీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా శిక్షణ పూర్తి ఉచితంగా ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు వినోద్, మహిళా శిక్షకురాలు రోజ, ఆఫీస్ సబార్డినేట్ శ్రీనివాస్, యోగా గురువు దౌలత్, సాధకులు మల్లగౌడ్, తిరుపతిగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలబైరవస్వామికి భక్తుల మొక్కులు


స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రెబ్బెన, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరానగర్‌లో మహంకాళి ఆలయంలోని కాలబైరవ స్వామికి శనివారం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం హోమ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు


పార్టీ కండువా కప్పుతున్న గుళ్లపల్లి ఆనంద్

కాగజ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలోకి ఆదిలాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు గాలిపెల్లి నాగన్నతోపాటు పలువురు కార్యకర్తలు శనివారం టీడీపీ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు గుళ్లపల్లి ఆనంద్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేదల పక్షాన ఉండేది కేవలం టీడీపీ పార్టీ అన్నారు. సమావేశంలో దేవిదాస్, బానోత్ వసంత్‌రావు, తోకల గంగమ్మ, రూపబాయి, బట్టుపోసాని, లక్ష్మమ్మ, గుళ్లపల్లి లావణ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I MEERA GAIN W/o Mandel Chiranjit resident of Address Nazrul nagar Village no-12, mandal Khagaznagar Dist Kumram bheem Asifabad have changed my Name from MEERA GAIN (Existing Name Spouse as per change of Next of Kin Record / Service Documents) to MEERA MANDAR proposed / adopted (New Name) vide Affidavit Dated 21/11/24 before junior civil court, Godhavarikhani

పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం

● సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

కాగజ్‌నగర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. శనివారం గన్నారంలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి వాతావరణంలో చదువు చెప్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నజ్రూల్‌నగర్‌లోని 12వ నంబరు ఎన్నికల పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఓటరు జాబితాలో సవరణలు ఉంటే మార్పులు చేయాలని అధికారులకు సూచించారు.

డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఎస్సై


డీజీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఎస్సై గంగన్న

ఆసిఫాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా శనివారం లింగాపూర్ ఎస్సై గంగన్న ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గంజాయి కేసులలో ఉత్తమ నేరపరిశోధన చేపట్టి గంజాయి తరలిస్తున్న నేరస్తులకు శిక్షపడేలా కృషిచేసిన ఎస్సైను డీజీపీ అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో లాఅండ్‌ఆర్డర్ డీజీ మహేష్‌భగవత్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు సందీప్ సాండిలా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవం

● కళాకారుల ఆటపాట ● అభివృద్ధిని వివరించిన కలెక్టర్


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే నెల7వరకు నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని తాటియా గార్డెన్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధ్యక్షతన 80మంది కళాకారులతో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుక అందరినీ ఆకట్టుకుంది. సంవత్సరకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిన హామీలను కలెక్టర్ ఆవిష్కరించారు. డీపీఆర్వో సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు చేసిన నృత్యాలు, పాడినపాటలు అందరినీ అలరించాయి. కళాకారులు వివిధ రకాల వేషాదారణలతో కనిపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు తీరును పాటలు, కథలు, నృత్యాల రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో జిల్లాలో 54లక్షల మంది మహిళలు ఉచితబస్సు సౌకర్యం వినియోగించుకున్నా రని తెలిపారు. గృహజ్యోతి పథకంలో 72వేల జీరో బిల్లులు ఇచ్చినట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా 48వేల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ప్రజాపాలనలో భాగంగా జిల్లాలోని అర్జీదారుల వద్ద నుంచి 1.45లక్షల అర్జీలు స్వీకరించినట్లు వివరించారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ద్వారా 75 వేలమంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. గడిచిన 11నెలల్లో జిల్లాలో 129నర్సు పోస్టులు, 275ఉపాధ్యాయ పోస్టులు, 151 కానిస్టేబుల్, 78గ్రూపు-4 పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్‌రావు, జిల్లా కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గూడెం వైన్‌షాప్ వద్ద సందడి


వైన్‌షాప్‌నకు వెళ్లేదారికి ఇరువైపులా పెద్దసంఖ్యలో మద్యంప్రియుల వాహనాలు

చింతలమానేపల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సరిహద్దు గ్రామమైన మండలంలోని గూడెం గ్రామంలో వైన్‌షాప్ వద్ద శనివారం సాయంత్రం ఒక్కసారిగా సందడి నెలకొంది. మహారాష్ట్రలో ఎన్నికల రిజల్ట్ రావడంతో సంబరాలు నిర్వహించుకున్న ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మద్యం తీసుకుపోవడానికి ఇక్కడకు వచ్చారు. రోడ్డుపై వాహనాలు నిలబెట్టి ఉంచడం, మద్యంప్రియులు పెద్దసంఖ్యలో ఉండడంతో వచ్చిపోయే వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

27న లోక్ అదాలత్ సమన్వయ సమావేశం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): డిసెంబరు 14న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని ఈ నెల 27నసాయంత్రం 5గంటలకు కోర్టు భవనంలో బార్ అసోసియేషన్‌సభ్యులు, పోలీసుసిబ్బందితో సమన్వయంసమావేశం నిర్వహించనున్నట్లు జిల్లాజడ్జి ఎంవీ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వకేట్లు, పోలీసుసిబ్బంది హాజరు కావాలని సూచించారు.

గ్రామస్థులకు అవగాహన

కెరమెరి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవాపూర్, అనార్‌పల్లి గ్రామాల్లో శనివారం పులి కదిలికలపై అప్రమత్తంగా ఉండాలంటూ అటవీరేంజ్ అధికారి మజారోద్దీన్ నేతృత్వంలో అధికారులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. జంతువులకు హాని తలపెట్టరాదని, పులి కనిపిస్తే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

ఆసిఫాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో శనివారం జిల్లాకేంద్రంలో బీజేపీనాయకులు సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌక్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో నాయకులు


ఆసిఫాబాద్‌లో సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు


రెబ్బెన, బెజ్జూరులో టపాసులు కాల్చి సంబరాలు జరుపుతున్న బీజేపీ నాయకులు

అరిగెల మల్లికార్జున్‌యాదవ్, విశాల్, జయరాజ్, పెంటయ్య, ప్రసాద్‌గౌడ్, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెనలో బీజేపీ నాయకులు విజయోత్సవర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నృత్యాలు చేస్తూ టపాసులు పేల్చారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా పార్లమెంటు కోకన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, జిల్లా అధికార ప్రతినిధి అంజనేయులుగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శులు నవీన్‌గౌడ్, ఓదెలు, నాయకులు రాజన్న, రాజేష్, రాంబాబు, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలంలో బీజేపీనాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా బస్టాండు ఆవరణలో బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయ కులు బాలకృష్ణ, దిగంబర్, వసీఖాన్, రాజారాం, తిరుపతి, దిలీప్, రమేష్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు
మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్